**ANDHRA PRADESH STATE COUNCIL OF HIGHER EDUCATION**

# Model Syllabus for Telugu (Minor) in consonance with Curriculum framework w.e.f. AY 2025-26

## COURSE STRUCTURE

| Year | Semester | Course | Title of the Course | No. of Hrs /Week | No. of Credits |
|---|---|---|---|---|---|
| II | III | 1 | ప్రాచీన కవితా పరిచయం | 4 | 4 |
| | IV | 2 | ఆధునిక  కవితా పరిచయం | 4 | 4 |
| III | V | 3 | ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర | 4 | 4 |
| | | 4 | ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర | 4 | 4 |
| | VI | 5 | ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ | 4 | 4 |
| | | 6 | బాలవ్యాకరణం | 4 | 4 |

## SEMESTER-III

## COURSE 1: ప్రాచీన కవితా పరిచయం

**Theory** **Credits: 4** **4 hrs/week**

<u>**అభ్యసన లక్ష్యాలు**</u>

1. ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తించడం, భక్తి కవిత్వ విశిష్టతను, భక్తితత్వాన్ని అర్థం చేసుకునేలా చేయడం, మార్గకవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేయించడం, శివకవుల కాలంనాటి మత, ధార్మిక పరిస్థితులను, భాషావిశేషాలను గ్రహింపజేయడం

2. తెలుగుజాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన పద్యకవిత్వం వికాసం చెందిన విధానాన్ని,
మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ అందులోని కావ్యశిల్పాన్ని తెలుసుకునేలా చేయడం

3. కావ్యప్రక్రియా వైశిష్ట్యాన్ని గమనించడంతోపాటు కాశీఖండ రచనా విధానాన్ని, శ్రీనాథుని కవిత్వ లక్షణాలను, పదప్రయోగ వైశిష్ట్యాన్ని తెలియజేయడం

4. కావ్యం ప్రబంధ ప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని, ప్రబంధయుగ విశిష్టతను అర్థం చేసుకోవడం, కావ్యవస్తువులో కాలానుగుణంగా వచ్చిన మార్పులు, కావ్య చమత్కారాలు పరిచయం చేయడం

5. కావ్య రచనా శైలిని అర్థం చేసుకోవడం, రామాయణ కావ్య విశేషాలను పరిచయం చేయడం

<u>**ప్రాచీన కవితా పరిచయం – పాఠ్య ప్రణాళిక**</u>

**యూనిట్-I**

**బెజ్జమహాదేవి కథ - పాల్కురికి సోమన** (బసవపురాణం - తృతీయాశ్వాసం - 151 వ పుట నుండి 160 వ పుట వరకు)

(151వ పుటలోని "మఱియును విను బెజ్జమహాదేవియనంగ.... నుంచి 160 వ పుటలోని ....యమ్మవ్వయను నామమయ్యె వెండియును' వరకు)

1. కవిపరిచయం – పాల్కురికి సోమన
2. పాల్కురికి సోమన - కవితా లక్షణాలు
3. బెజ్జమహాదేవి కథ - పాఠ్యాంశం
4. బెజ్జమహాదేవి కథ - పాఠ్యాంశ సందేశం

**యూనిట్-II**

**ఉదంకోపాఖ్యానం- నన్నయ** (ఆంధ్రమహాభారతం – ఆది పర్వం- ప్రథమాశ్వాసం)

(91 వ పద్యం "పంకజభవ సన్నిభు ...." నుంచి 119 వ పద్యం "కరమిష్టము సేసితి..." వరకు)

5. కవి పరిచయం – నన్నయ
6. నన్నయ - కవిత్వ లక్షణాలు
7. ఉదంకోపాఖ్యానం - పాఠ్యాంశం
8. ఉదంకోపాఖ్యానం – పాఠ్యాంశ సందేశం

**యూనిట్-III**

**గుణనిధి కథ – శ్రీనాథుడు** (శ్రీకాశీఖండము – చతుర్థాశ్వాసము)

(78 వ పద్యం "భూసురోత్తమ! ... ..." నుంచి 134 వ పద్యం "అని పాలిషదులు ... ..." వరకు)

9. కవి పరిచయం – శ్రీనాథుడు
10. శ్రీనాథుడు - కవిత్వ లక్షణాలు
11. గుణనిధి కథ - పాఠ్యాంశం
12. గుణనిధి కథ - పాఠ్యాంశ సందేశం

**యూనిట్-IV**

**వరూథినీ ప్రవరులు - అల్లసాని పెద్దన** (స్వారోచిష మనుసంభవము - ద్వితీయాశ్వాసం)

(3వ పద్యం "అటఃజని కాంచె..... నుండి.... 77వ వచనం, నిత్యకృత్య సత్కర్మకలాపంబు నిర్వర్తించె" వరకు)

13. కవి పరిచయం – పెద్దన
14. పెద్దన - కవిత్వ లక్షణాలు
15. ప్రబంధ ప్రక్రియా వైశిష్ట్యం
16. వరూథినీ ప్రవరులు - పాఠ్యాంశం

**యూనిట్-V**

**అశోకవనంలో జానకి – మొల్ల** (రామాయణము - సుందరకాండము)

"హనుమంతుడు రాముని కుశల వార్తను సీతకు విన్నవించుట"

(90 వ పద్యం- "తనకు దిక్కులేమిఁ దలపోసి దుఃఖింప, పవనసుతుడు మనుజ భాష పలికె" ..... నుండి 123వ పద్యం నిజంబు నమ్ముమా!" వరకు)

17. కవయిత్రి పరిచయం – మొల్ల
18. మొల్ల కవిత్వ లక్షణాలు
19. అశోకవనంలో జానకి - పాఠ్యాంశం
20. అశోకవనంలో జానకి – పాఠ్యాంశ సందేశం

<u>ఆధార గ్రంథాలు</u>

1. శ్రీమదాంధ్ర మహాభారతము, ఆదిపర్వము - తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ
2. స్వారోచిష మనుసంభవము - అల్లసాని పెద్దన (వావిళ్ళవారి ప్రచురణ)
3. బసవపురాణము- పాల్కురికి సోమన (వావిళ్ళవారి ప్రచురణ)
4. శ్రీనాథ విరచిత శ్రీ కాశీఖండము.2018; శ్రీ మల్లంపల్లి శరభేశ్వరశర్మ(వ్యాఖ్యాత). పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, హైదరాబాదు
5. మొల్ల రామాయణము - ఎమెస్కో ప్రచురణ:

- ఆయా పాఠ్యాంశాల అభ్యాసంలో ప్రతి పదార్థపద్యాలు, కంఠస్థ పద్యాలు, సందర్భవాక్యాలు, సంగ్రహ సమాధాన ప్రశ్నలు, వ్యాసరూప సమాధాన ప్రశ్నలు, ఛందో విశేషాలు, అలంకారాల ప్రస్తావన తప్పనిసరిగా ఇవ్వాలి.
- పాఠ్యాంశం ఆధారంగా ఆయా కవుల కవిత్వ లక్షణాలను బోధించాలి.

<u>సూచించబడిన సహపాఠ్య కార్యకలాపాలు</u>

1. ప్రాచీన పాఠ్యాంశాల్లోని విషయాలను నేటి సామాజికదృష్టితో పునర్మూల్యాంకనం చేయించడం
2. పాఠ్యప్రణాళికలోని అంశాలపై విద్యార్థులచేత సమీక్షలు/వ్యాసాలు/సెమినార్లు నిర్వహింపచేయడం
3. ప్రాచీన తెలుగు కవుల నిర్ణీత పద్యకావ్యాలపై విద్యార్థులచేత విశ్లేషణ చేయించడం – 'కేస్ స్టడీ'
4. తరగతి గదిలో శీర్షికలనిచ్చి విద్యార్థులచేత పద్యరచనకు ప్రయత్నింపజేయడం
5. క్రింది కవుల రచనల్లోని అంశాలను ప్రత్యేకంగా పరిశీలింపజేయడం

అ. నలోపాఖ్యానం - నన్నయ్య　　ఆ. కీచకవధ - తిక్కన

ఇ. జడివాన (వర్ణన) – ఎర్రన　　ఈ. గజేంద్రమోక్షం - పోతన

ఉ. పారిజాతాపహరణ ఘట్టం – తిమ్మన

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

<u>కంఠస్థ, ప్రతిపదార్థ పద్యాలు</u>

<u>ఉదంకోపాఖ్యానం</u>

నిండుమనంబు .... శాపము గ్రమ్మరింపగన్

బహువనపాదపాబ్ధికుల .... మాకు బ్రసన్ను డయ్యెడున్.
అరిది తపోవిభూతి ... మాకు బ్రసన్ను డయ్యెడున్
దేవమనుష్యలోకముల ..... మాకు బ్రసన్ను డయ్యెడున్
గోత్రమహామహీ ధరనికుంజములన్ ... మాకు బ్రసన్ను డయ్యెడున్

**గుణనిధికథ**

విడువక నీవు .....జీరయు గూడును లేక పుత్త్రకా!
అంగోర్ధ్వర్తనవేళ ... జేయన్ హవిర్దానమున్.
అరుణ గభస్తిబింబము ... గడుపారనీ పెట్టెద రిప్సితాన్నముల్ ?
గ్రుక్కిళ్ళింగుచు ...... యోజించె వైశ్వానరున్

**వరూధినీ ప్రవరులు**

అటజనికాంచె .. కరకంపితసాలము శీతశైలమున్
ఎక్కడివాడొ యక్షతనయేందు .. నను వీడు పరిగ్రహించినన్
ఎవ్వతె వీవు ......... శుభంబు నీకగున్
ఇంతలు కన్నులుండ ...... మాటలేటికిన్
ఎక్కడి యూరు ..........యీ లవలీనికుంజముల్
తలమే బ్రహ్మకు నైన ....... మధ్యాహ్నముం దెల్పెడిన్
ఆతడొ వాత పరంపరా ............శిరోరత్నమున్
అనిమేష స్థితి ..........మెయిం జూపట్టెనా నత్తరిన్

**అశోకవనంలో జానకి**

తమ్ముని గూడి పుణ్య గుణధాముడు ........దక్షిణ భూభాగము చూడ బంపు
ఇచ్చిన జూచి .. నమ్మిక పుట్టునట్టుగన్
రాముని .. తానవి సూపిన జూచి మెచ్చుచున్
రవికుల వార్ధిచంద్రుడగు ....... బ్రహ్మ కల్పముల్
జనకుని భంగి ....... జాటిచెప్పమా
నీ విభుడబ్ధి దాటి .. నిజంబు నమ్మమా

**అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. మార్గకవితకు వ్యతిరేకంగా తలెత్తిన దేశికవిత్వోద్యమాన్ని అవగాహన చేసుకుంటారు. శివకవుల కాలంనాటి మత, ధార్మిక పరిస్థితులను, భాషావిశేషాలను గ్రహిస్తారు.

2. నన్నయ మహాభారత రచనా విశిష్టతను గ్రహిస్తూ, అందులోని కావ్యశిల్పం ద్వారా రసానుభూతిని పొందగలరు. ఉపాఖ్యానాలలోని సందేశాన్ని గ్రహించగలరు.

3. శ్రీనాథుని రచనా శిల్పాన్ని అర్థం చేసుకోగలరు.

4. కావ్యం ప్రబంధ ప్రక్రియలోకి పరిణమించిన వైనాన్ని తెలుసుకుంటారు. ప్రబంధయుగ విశిష్టతను, అల్లసాని కవితలోని జిగిబిగిని ఆస్వాదించగలరు. కావ్యవస్తువులో కాలానుగుణంగా వచ్చిన మార్పులు గ్రహించగలరు.

5. ప్రాచీన తెలుగు కవితా సౌందర్యాన్ని, విశిష్టతను గుర్తిస్తారు. తెలుగుజాతి సంప్రదాయాలను గ్రహిస్తూ, తెలుగువారి సంస్కృతిలో ఒక భాగమైన తెలుగు పద్యకవిత్వం వికాసం చెందిన విధానాన్ని, మొల్ల కవితా శైలిని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోగలరు.

**<u>ప్రశ్నాపత్ర నమూనా</u>**

అ – విభాగము 5x4=20 మా

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం ఎనిమిది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమని అడగాలి.

ఆ - విభాగము 5x10=50 మా

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

సంక్షిప్త సమాధాన ప్రశ్నల్లో కంఠస్థ పద్యాలు, సందర్భ సహిత వ్యాఖ్యలు, వ్యాస రూప సమాధాన ప్రశ్నల్లో ప్రతిపదార్థాలు ఇవ్వాలి.

**SEMESTER-IV**

**COURSE 2: ఆధునిక కవితా పరిచయం**

**Theory** | **Credits: 4** | **4 hrs/week**

**<u>అభ్యసన లక్ష్యాలు</u>**

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగుకవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకోవడం, దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ, మానవతావాదం మొదలైన భావాలను పెంపొందింపజేయడం

2. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకునేలా చేయడం, సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండింపజేయడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయించడం

3. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందడం, ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహింప జేయడం

4. దళితకవులలో ప్రసిద్ధులైన ఇరువురి సాహిత్యజీవితాన్ని పరిచయం చేయడం

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగించేలా చేయడం, కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను పరిచయం చేయడం

**<u>ఆధునిక కవితా పరిచయం - పాఠ్యప్రణాళిక</u>**

**యూనిట్ – I జాతీయోద్యమ కవిత్వం**

1. కవి పరిచయం - రాయప్రోలు సుబ్బారావు
2. జన్మభూమి (గేయం) - రాయప్రోలు సుబ్బారావు
3. కవి పరిచయం - గరిమెళ్ళ సత్యనారాయణ
4. మా కొద్దీ తెల్ల దొరతనం – గరిమెళ్ళ సత్యనారాయణ

**యూనిట్ – II భావ కవిత్వం**

5. కవి పరిచయం - దేవులపల్లి కృష్ణశాస్త్రి
6. స్వేచ్ఛా గీతం - కవితా ఖండిక
7. కవి పరిచయం - దేవరకొండ బాలగంగాధర తిలక్
8. అమృతం కురిసిన రాత్రి - కవితా ఖండిక

**యూనిట్ – III అభ్యుదయ కవిత్వం**

9. కవి పరిచయం - గుంటూరు శేషేంద్ర శర్మ
10. ఆధునిక మహాభారతం - ప్రజా పర్వం – ఒకటో సర్గ
11. కవి పరిచయం - శివసాగర్
12. నరుడో భాస్కరుడో - కవితా ఖండిక

**యూనిట్ – IV దళిత కవిత్వం**

13. సతీష్ చందర్ - కవి పరిచయం

14. సతీష్ చందర్ – రచనల పరిచయం
15. నాగప్పగారి సుందరరాజు – కవిపరిచయం
16. నాగప్పగారి సుందరరాజు – రచనల పరిచయం

**యూనిట్ – V స్త్రీ వాద కవిత్వం**

17. కవయిత్రి పరిచయం - సావిత్రి
18. బందిపోటు – కవితా ఖండిక
19. కవయిత్రి పరిచయం - పాటిబండ్ల రజని
20. రాజీవనాలు – కవితా ఖండిక

**ఆధార గ్రంథాలు:**

1. జన్మభూమి (గేయం) - రాయప్రోలు సుబ్బారావు
2. జాతీయ గీతాలు - గురజాడ రాఘవ శర్మ
3. కృష్ణ పక్షం - దేవులపల్లి కృష్ణ శాస్త్రి
4. అమృతం కురిసిన రాత్రి - దేవరకొండ బాలగంగాధర తిలక్
(కవితా సంపుటంలోని 82వ పుట నుండి 83వ పుట వరకు)
5. నరుడో భాస్కరుడో - శివసాగర్
6. ఆధునిక మహాభారతం - గుంటూరు శేషేంద్ర శర్మ
7. నీలి మేఘాలు - కవితా సంకలనం – స్త్రీ వాద కవిత్వం

- ఆయా పాఠ్యాంశాల అభ్యాసంలో ముఖ్యమైన కవితా పంక్తులను మాత్రమే సందర్భ వాక్యాలుగా ఇవ్వాలి.

**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు:**

1. ఒక కవి/రచయిత/ విమర్శకుడితో ఉపన్యాసం ఇప్పించడం
2. పాఠ్యప్రణాళికలోని కవితల మీద విద్యార్థులచేత సమీక్షలు/ సెమినార్/వ్యాసాలు రాయించడం
3. ఆధునిక కవియొక్క కవిత్వాన్ని విశ్లేషించడం –కేస్ స్టడీ నిర్వహణ
4. తరగతిగదిలోనే ఒక శీర్షిక ఇచ్చి, విద్యార్థులతో సొంతంగా కవితలు రాయించడం
5. కింది కవితలను విద్యార్థులచేత పరిశీలింపజేయడం
   అ. ముత్యాల సరాలు - గురజాడ అప్పారావు,
   ఆ. నవకవిత - శ్రీశ్రీ (మహాప్రస్థానం నుండి)
   ఇ. సుషుప్తి - అజంతా
   ఈ. గోసంగి - ఎండ్లూరి సుధాకర్
   ఉ. వంటిల్లు – విమల
6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. వర్తమాన తెలుగు జీవనంలో ఒక భాగమైన ఆధునిక తెలుగు కవిత్వం తీరు తెన్నులను, సౌందర్యాన్ని విశ్లేషణాత్మకంగా అవగాహన చేసుకుంటారు.  దేశభక్తి, సామాజిక అసమానతల నివారణ, మానవతావాదం మొదలైన భావాలు పెంపొందుతాయి.

2. సున్నితమైన భాషను ఉపయోగిస్తూ, ఉత్తమభావాలను ప్రకటించే సామర్థ్యాన్ని అందుకుంటారు. సమాజంలోని అసమానతలను కవిత్వం ద్వారా ఖండించడం, విభిన్న కవితా వస్తువులతో కవిత్వాన్ని రాయడం నేర్చు కుంటారు.

3. వ్యవహారికభాషలో సామాజిక చైతన్యాన్ని ప్రోత్సహించే కవిత్వం రాయడానికి ప్రేరణ పొందుతారు. ఆధునికకాలంలో కవితల్లోను, వస్తువులోను, భావంలోను వచ్చిన మార్పులను గ్రహించడం వల్ల కవిత్వ రచనా విధానం తెలుస్తుంది.

4. దీర్ఘ కావ్య ప్రక్రియను, రచనా విధానాన్ని అర్థం చేసుకుంటారు. శిల్పంలో స్వేచ్ఛను, భావప్రకటనలో వచ్చిన మార్పులను, సమాజానికి కావ్యభాష దగ్గర కావడాన్ని అవగాహన చేసుకుంటారు.

5. కవిత్వ రచనా విధానంలో అలంకారం, ప్రతీక, భావ చిత్రం ఉపయోగాన్ని తెలుసుకుంటారు.
కవిత్వంలో ఉన్న వివిధ రకాల వాదాలను, భావ వ్యక్తీకరణను గ్రహిస్తారు.

## <u>ప్రశ్నాపత్ర నమూనా</u>

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

## SEMESTER-V

## COURSE 3: ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర

**Theory** **Credits: 4** **4 hrs/week**

---

**అభ్యసన లక్ష్యాలు**

1. తెలుగువారి చరిత్రకు తెలుగు సాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలియజేయడం

తెలుగు సాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పెంపొందించడం

తెలుగులో ఉన్న రెండు సాహిత్య సంప్రదాయాలైన మౌఖిక, లిఖిత రూపాలను గుర్తింప జేయడం

2. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేయించడం

నన్నయ మహాభారత రచన, నన్నయ కవితారీతులు, నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని తెలియ జేయడం

3. సృజనాత్మక పద్య సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థుల్లో సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని, విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పెంపొందింపజేయడం

4. ఆయా శాస్త్రాలో కృషిచేసే వారికి ఆ రంగంలో విషయజ్ఞానం ఎలా అవసరమో తెలుగు సాహిత్యంలో కృషి చేసే వారికి తెలుగులో పాండిత్యం అవసరం కనుక ప్రబంధ ప్రక్రియను పరిచయం చేయడం

5. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచిని పెంచడం

**ప్రాచీన తెలుగు సాహిత్య చరిత్ర - పాఠ్యప్రణాళిక**

**యూనిట్-1 : ప్రాఙ్నన్నయ యుగం**

1. వాఙ్మయం-సారస్వతం-సాహిత్యం
2. సాహిత్య అధ్యయన పద్ధతులు
3. సాహిత్య చరిత్ర-యుగ విభజన, 'చరిత్ర-సంస్కృతి-సమాజం-సాహిత్యం' సంబంధాలు
4. ప్రాఙ్నన్నయ యుగం - భాషా సాహిత్యాలు

**యూనిట్-II ఇతిహాస యుగం – శివకవి యుగం**

5. నన్నయ మహాభారత రచన, నన్నయ కవితారీతులు
6. నన్నయ భారతాంధ్రీకరణ విధానం
7. శివకవి యుగం -నన్నెచోడుడు, మల్లికార్జున పండితారాధ్యుడు, పాల్కురికి సోమనాథుడు
8. మార్గ-దేశి భేదాలు, దేశి కవిత్వోద్యమం, పండిత త్రయం

**యూనిట్-III: కావ్య- పురాణయుగం**

9. తిక్కన మహాభారత రచన, తిక్కన కవితాశిల్పం
10. ఎఱ్ఱన భారతారణ్యపర్వ శేష రచన, ఎఱ్ఱన సూక్తి వైచిత్రి
11. శ్రీనాథుని కృతులు-సమీక్ష
12. పోతన - భాగవత రచన

**యూనిట్-IV: ప్రబంధయుగం**

13. ప్రబంధ లక్షణాలు
14. అష్టదిగ్గజ కవులు –కృతులు – సమీక్ష
15. శ్రీకృష్ణ దేవరాయులు – ఆముక్త మాల్యద - ప్రబంధ లక్షణాలు - సమన్వయం
16. మనుచరిత్ర - ప్రబంధ లక్షణాలు - సమన్వయం

**యూనిట్-V: దక్షిణాంధ్రయుగం**

17. పద సాహిత్యం
18. యక్షగానాలు
19. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం
20. రఘునాథ నాయకుడు – కృతులు - సమీక్ష

**ఆధార గ్రంథాలు:**


1. మార్గ – దేశి – వడ్లమూడి గోపాల కృష్ణయ్య
2. ఆంధ్ర సాహిత్య చరిత్ర - ఆచార్య పింగళి లక్ష్మీకాంతం
3. ఆంధ్రవాఙ్మయ చరిత్రము - ఆచార్య దివాకర్ల వేంకటావధాని
4. సమగ్రాంధ్ర సాహిత్యం - ఆరుద్ర
5. తెలుగు సాహిత్య సమీక్ష (మొదటి సంపుటం) - ఆచార్య జి. నాగయ్య
6. చారిత్రక సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి


**సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు**

1. వివిధ సాహిత్య చరిత్ర గ్రంథాల ఆధారంగా విద్యార్థులచేత పాఠ్యప్రణాళికపై సమీక్షా వ్యాసాలు రాయించడం.
2. తరగతిగదిలో ఒక్కొక్క విద్యార్థికి ప్రత్యేకాంశంగా ఒక ప్రత్యేక కవిని/రచయితను అంశంగా ఇచ్చి, అందులో ప్రాజెక్టు తయారు చేయించడం.
3. వివిధ కవుల/కావ్యాల కావ్యగుణాలను, రచనల్లోని సామాన్యాంశాలను తులనాత్మక పద్ధతిలోచర్చించడం.
ఉదా: ఎఱ్ఱన, నాచన సోమనల కవితా తారతమ్య పరిశీలన.
4. సాహిత్య యుగ విభజనను చారిత్రక దృష్టితో పరిశీలింపజేయడం.
5. ఆయా కాలాల్లోని సామాజిక పరిస్థితుల ఆధారంగా కావ్యవస్తువుల్లో చోటుచేసుకొన్న మార్పులను నమోదు చేయించడం.
6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

**అభ్యసన ఫలితాలు**

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగువారి చరిత్రకు తెలుగు సాహిత్యచరిత్రకు ఉన్న సంబంధం తెలుసుకుంటారు. తెలుగు సాహిత్య క్రమపరిణామాన్ని గురించిన స్థూలమైన అవగాహనను పొందడంతో పాటు తెలుగులో ఉన్న మౌఖిక, లిఖిత సాహిత్య రూపాలను గుర్తిస్తారు.
2. వివిధ సాహిత్య ప్రక్రియల వికాసాన్ని అవగాహన చేసుకోవడమే కాకుండా నన్నయ మహాభారత రచనా విధానం, నన్నయ కవితారీతులు, నన్నయ భారతాంధ్రీకరణ విధానాన్ని అర్థం చేసుకుంటారు.

3. తిక్కన, ఎఱ్ఱన, శ్రీనాథుని సృజనాత్మక సాహిత్యాన్ని బోధించడం ద్వారా విద్యార్థులు సాహిత్యం పట్ల సంవేదనను, అభిరుచిని విమర్శనాత్మక విశ్లేషణాశక్తిని పొందుతారు.

4. ప్రబంధ ప్రక్రియా లక్షణాలను, కావ్య రచనలో అష్టాదశ వర్ణనల ప్రాముఖ్యతను, పద్య నిర్మాణం పట్ల అభిరుచిని సొంతం చేసుకుంటారు.

5. దక్షిణాంధ్రయుగ వైశిష్ట్యం, రఘునాథనాయకుని సాహిత్య పోషణతో పాటు ఆ యుగ సాహిత్యాన్ని పరిచయం చేయడం ద్వారా కావ్యాల పట్ల అభిరుచి పెరుగుతుంది.

<u>**ప్రశ్నాపత్ర నమూనా**</u>

అ – విభాగము **5x4=20 మా.**

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము **5x10=50 మా.**

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

**SEMESTER-V**

**COURSE 4: ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర**

**Theory** **Credits: 4** **4 hrs/week**

**అభ్యసన లక్ష్యాలు**

1. ఆంగ్లభాషా ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగు సాహిత్య స్వరూప స్వభావాలను తెలియజేయడం

ఆధునిక కవిత్వంలో ఏ విధమైన ఉద్యమాలు, వాదాలు, ధోరణులు ఎందుకు తలెత్తాయో తెలియజేయడం వల్ల సాహిత్యం పట్ల అవగాహన పెంపొందించడం

2. సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించాయో గ్రహింప జేయడం

భావకవితా శాఖలను అధ్యయనం చేయడం ద్వారా కవిత్వం పట్ల అవగాహన పెంపొందించడం

3. ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడం ద్వారా, సమాజంపై సాహిత్య ప్రభావాన్ని అర్థం చేసుకునేలా చేయడం

మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావవిప్లవ అవగాహన పెంపొందించడం

4. భిన్న కవితా శాఖలను, ఒకే కాలంలో వచ్చిన భిన్న సాహిత్య వస్తు వైవిధ్యాన్ని తెలియజేయడం

5. సమకాలీన ఆధునిక కవితాధోరణుల పట్ల అవగాహన కలిగించడం

అస్తిత్వవాదాల పట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకునేలా చేయడం

**ఆధునిక తెలుగు సాహిత్య చరిత్ర - పాఠ్యప్రణాళిక**

**యూనిట్-I: ఆధునిక కవిత్వం - ఆవిర్భావ వికాసాలు**

1. ఆధునిక కవిత్వ లక్షణాలు
2. ఆధునిక సాహిత్యంలో ఉద్యమాలు, వాదాలు, ధోరణులు
3. ఆధునిక కవిత్వ ప్రక్రియలు
4. ఆధునిక తెలుగు సాహిత్య దీపధారులు- వీరేశలింగం, గిడుగు రామమూర్తి, గురజాడ అప్పారావు

**యూనిట్-II: భావ కవిత్వం**

5. భావకవిత్వం - నిర్వచనం, లక్షణాలు
6. భావకవితా శాఖలు
7. ప్రసిద్ధ భావకవులు - రాయప్రోలు సుబ్బారావు, దేవులపల్లి కృష్ణశాస్త్రి
8. కృతులు – సమీక్ష (నండూరి సుబ్బారావు (ఎంకిపాటలు), మంగిపూడి వేంకట శర్మ (నిరుద్ధ భారతం)

**యూనిట్-III: అభ్యుదయ, విప్లవ కవిత్వం**

9. అభ్యుదయ కవిత్వం - నిర్వచనం, నేపథ్యం, మార్క్సిజం ప్రభావం.
10. ప్రసిద్ధ అభ్యుదయ కవుల పరిచయం - శ్లిష్టా, నారాయణబాబు, శ్రీశ్రీ, పఠాభి
11. విప్లవ కవిత్వం – నిర్వచనం – లక్షణాలు

12. ప్రసిద్ధ విప్లవ కవుల పరిచయం - శివసాగర్, వంగపండు, నగ్నముని, చెరబండ రాజు

**యూనిట్-IV: నవ్య సంప్రదాయ కవిత్వం**

13. నవ్య సంప్రదాయం – స్వరూప స్వభావాలు – చరిత్ర

14. ప్రసిద్ధ నవ్య సంప్రదాయ కవుల పరిచయం - విశ్వనాథ సత్యనారాయణ, గడియారం, దుర్భాక, పుట్టపర్తి

15. అవధాన ప్రక్రియ – పరిచయం

16. ప్రసిద్ధ అవధాన కవుల పరిచయం – తిరుపతి వేంకట కవులు, కొప్పరపు సోదర కవులు

**యూనిట్-V: వచన కవిత్వం, సమకాలీన ఆధునిక కవితా ధోరణులు**

17. వచన కవిత్వం – ఆవిర్భావ వికాసాలు

18. స్త్రీవాద కవిత్వం – పరిచయం, నేపథ్యం, ప్రధానాంశాలు

19. దళితవాదం – పరిచయం, నేపథ్యం, ప్రధానాంశాలు

20. మైనార్టీవాదం, ప్రాంతీయవాదం – పరిచయం, నేపథ్యం, ప్రధానాంశాలు

<u>ఆధార గ్రంథాలు</u>

1. సాహిత్య చరిత్ర – పింగళి

2. ఆంధ్ర వాఙ్మయ చరిత్ర – దివాకర్ల వేంకటావధాని

ఆశుకవి చక్రవర్తులు, అవధాన పంచాననులు – డా. రాపాక ఏకాంబరాచార్యులు

కొప్పరపు సోదరకవుల కవిత్వము – డా. గుండవరపు లక్ష్మీ నారాయణ

1. తెలుగు సాహిత్య సమీక్ష (రెండవ సంపుటం) - ఆచార్య జి. నాగయ్య

2. తెలుగులో కవితోద్యమాలు – (సం.)ఆవుల మంజులత

3. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు – (సం.) ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు

4. చారిత్రక సామాజిక నేపథ్యంలో తెలుగు సాహిత్య చరిత్ర - ఆచార్య ముదిగంటి సుజాతారెడ్డి

5. తెలుగు సాహిత్య చరిత్ర – ద్వా.నా. శాస్త్రి

నిరుద్ధ భారతము – (వ్యా.) – ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు

<u>సూచించబడిన సహపాఠ్య కార్యక్రమాలు</u>

1. ఆధునిక కావ్యాలకు ఆంగ్ల మాతృకలను, ఆధునిక తెలుగు సాహిత్యాన్ని ప్రభావితం చేసిన రచనలను విద్యార్థులచేత పరిశీలింపజేయడం.

2. తరగతిలోని విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక 'రచయితను' అంశంగా ఇచ్చి వ్యక్తిగత ప్రాజెక్టులు తయారు చేయించడం.

3. ప్రసిద్ధ రచనలు - రచయితలు, కావ్యాలు-కవులు మొదలైన అంశాల్లో క్విజ్ పోటీలు నిర్వహించడం.

4. అంతర్జాతీయ పరిణామాల ఆధారంగా వచ్చిన 'మార్క్సిజం'పై బృందచర్చ నిర్వహించడం.

5. సమకాలీన అస్తిత్వవాద ఉద్యమాలను ప్రత్యేకంగా పరిశీలింపజేయడం

6. చారిత్రిక, సాంస్కృతికాంశాలకు సంబంధించిన పర్యాటక ప్రదేశాలను సందర్శించడం.

<u>అభ్యసన ఫలితాలు</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. ఆంగ్లభాషా ప్రభావం వల్ల వచ్చిన పరిణామాల ఫలితంగా ఏర్పడిన ఆధునిక తెలుగు సాహిత్య స్వరూప స్వభావాలను తెలుసుకుంటారు. ఆధునిక కవిత్వంలో ఏ విధమైన ఉద్యమాలు, వాదాలు, ధోరణులు ఎందుకు తలెత్తాయో తెలుసుకుంటారు.

2. భావకవితా శాఖలను అధ్యయనం చేయడం ద్వారా సామాజిక మార్పులు సాహిత్యంలో ఎలా ప్రతిబింబించాయో గ్రహిస్తారు. 3. ఆధునిక సాహితీ ప్రక్రియలను అవగాహన చేసుకోవడం ద్వారా సమాజంపై సాహిత్య ప్రభావాన్ని అర్థం చేసుకుంటారు.

మార్క్సిజం కారణంగా ప్రపంచవ్యాప్తంగా వచ్చిన భావవిప్లవాన్ని అర్థం చేసుకుంటారు.

4. భిన్న కవితా శాఖలను, ఒకే కాలంలో వచ్చిన భిన్న సాహిత్య వస్తు వైవిధ్యాన్ని అర్థం చేసుకుంటారు.

5. సమకాలీన ఆధునిక కవితాధోరణులను అవగాహన చేసుకోవడం వల్ల అస్తిత్వవాదాల పట్ల తమదైన వైఖరిని ఏర్పరచుకుంటారు.

## ప్రశ్నాపత్ర నమూనా

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి, ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

**SEMESTER-VI**

**COURSE 5: ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ**

**Theory** **Credits: 4** **4 hrs/week**

---

**<u>అభ్యసన లక్ష్యాలు</u>**

1. కవి, కావ్యం,నిర్వచనాలు, ప్రాముఖ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలను పరిచయం చేయడం
2. అలంకార శాస్త్ర పరిచయం, సిద్ధాంతాలు, ప్రసిద్ధ ఆలంకారికుల గురించి తెలియ జేయడం
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలైన రసము, ధ్వనిని స్థూలంగా పరిచయం చేయడం
4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసం, విమర్శకుల లక్షణాలు, రకాలు, విమర్శ మౌలిక లక్షణాలను తెలియజేయడం
5. ప్రాచీన తెలుగు సాహిత్యంలో విమర్శనాంశాలను అవగతం చేయడం

**<u>ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శ - పాఠ్యప్రణాళిక</u>**

**యూనిట్ I. కవి-కావ్యం - పరిచయం**

1. కవి, కావ్యం - నిర్వచనాలు
2. కావ్యహేతువులు
3. కావ్య భేదాలు
4. కావ్య ప్రయోజనాలు.

**యూనిట్ II. అలంకారశాస్త్రం**

5. అలంకారశాస్త్ర పరిచయం – ప్రాధాన్యం
6. అలంకారశాస్త్ర సిద్ధాంతాలు – సంక్షిప్త పరిచయం (అలంకార, గుణ, రీతి, వక్రోక్తి సిద్ధాంతాలు)
7. ప్రసిద్ధ సంస్కృత ఆలంకారికులు - భరతుడు, ఆనందవర్ధనుడు, జగన్నాథుడు
8. ప్రసిద్ధ తెలుగు ఆలంకారికులు – విద్యానాథుడు, విన్నకోట పెద్దన, రామరాజభూషణుడు

**యూనిట్ III. అలంకార శాస్త్ర సిద్ధాంతాలు**

9. రస సిద్ధాంతం – పరిచయం
10. రస సంఖ్య, రసం యన్నిష్టం, రస రాజము
11. ధ్వని సిద్ధాంతం – పరిచయం
12. శబ్ద శక్తులు (అభిధ, లక్షణ, వ్యంజన)

**యూనిట్ IV. తెలుగు సాహిత్య విమర్శ**

13. తెలుగు సాహిత్య విమర్శ - పుట్టుక – వికాసం
14. దక్కను కవుల చరిత్ర – కావలి రామస్వామి (సంక్షిప్త పరిచయం)
15. విమర్శకుల రకాలు
16. విమర్శ మౌలిక లక్షణాలు

**యూనిట్ V. ప్రాచీన తెలుగు సాహిత్యం – విమర్శనాంశాలు**

17. కావ్య అవతారికలు - పరిచయం
18. లక్షణ గ్రంథాలు - పరిచయం
19. గ్రంథ పరిష్కరణలు - పరిచయం
20. టీకలు – పరిచయం

**ఆధార గ్రంథాలు**

1. కావ్యాలంకార సంగ్రహం – (వ్యా) సన్నిధానం సూర్య నారాయణ శాస్త్రి
2. సాహిత్య దర్శనం - కె. వి. ఆర్. నరసింహం
3. సాహిత్య శిల్ప సమీక్ష – పింగళి లక్ష్మీ కాంతం
4. సాహిత్య సోపానములు - దివాకర్ల వేంకటావధాని
5. ప్రాచీన సంస్కృత ఆలంకారిక గ్రంథాలు - పుల్లెల శ్రీరామ చంద్రుడు
6. విమర్శ మౌలిక లక్షణాలు - ఆచార్య ముదిగొండ వీరభద్రయ్య

**సహ పాఠ్య కార్యక్రమాలు**

1. నిర్దేశించిన పాఠ్యాంశాల ఆధారంగా ప్రహేళికలు నిర్వహించడం
2. ఆలంకారకులపై బృంద చర్చ నిర్వహణ
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాలపై విమర్శనాత్మక వ్యాసాలు రాయించడం
4. సాహిత్య విమర్శ పుట్టుక వికాసంపై వకృత్వ పోటీలు జరపడం
5. ప్రాచీన తెలుగు సాహిత్య విమర్శనాంశాలపై అసైన్మెంట్ ప్రాజెక్ట్ చేయించడం

**అభ్యసన ఫలితాలు**

1. కవి, కావ్యం, కావ్య హేతువులు, కావ్య ప్రయోజనాలపై సంపూర్ణ అవగాహన ఏర్పడుతుంది.
2. సాహిత్య విమర్శలో అలంకార శాస్త్ర ప్రాముఖ్యతను గుర్తిస్తారు.
3. అలంకార శాస్త్ర సిద్ధాంతాల పరిచయం కావ్యాన్ని సరిగ్గా అంచనా వేయడానికి తోడ్పడుతుంది.
4. తెలుగు సాహిత్య విమర్శ పుట్టుక, వికాసాల అభ్యసనం సాహిత్యాన్ని సరిగ్గా గ్రహించేలా చేయడంతో పాటు సాహిత్యాన్ని విద్యార్థులకు సన్నిహితం చేస్తుంది.
5. ప్రాచీన విమర్శనాంశాల అధ్యయనం నేటి సాహిత్య విమర్శకు తద్వారా విమర్శకు దిశా నిర్దేశం చేయగలదు.

**ప్రశ్నాపత్ర నమూనా**

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.

**SEMESTER-VI**

**COURSE 6: బాలవ్యాకరణం**

| **Theory** | **Credits: 4** | **4 hrs/week** |
|---|---|---|

**అభ్యసన లక్ష్యాలు**

1. తెలుగులో ప్రసిద్ధ వ్యాకరణాన్ని పరిచయం చేయడం, వ్యాకరణ సంజ్ఞలను, సూత్రాలను వివరించడం.
2. తెలుగుభాషలోని సంధి స్వరూపాన్ని బాలవ్యాకరణ సూత్రాల ఆధారంగా వివరించడం.
3. తెలుగుసమాసాలు ఏర్పడే తీరును బోధించడం, వ్యాకరణ సూత్రాలను విశ్లేషించడం.
4. తెలుగులోని ప్రసిద్ధ ఛందస్సులకు లక్ష్యలక్షణసమన్వయాలను బోధించడం.
5. అలంకారశాస్త్రంలోని మౌలికాంశాలను వివరించడం.

**బాలవ్యాకరణం**

**యూనిట్ I. సంజ్ఞా పరిచ్ఛేదం**

1. సూత్రాలు, పరిభాష – వ్యాఖ్యానం (1 నుంచి 23 వరకు)
2. రూపసాధన
3. లఘువ్యాఖ్యలు
4. వ్యాసాలు .

**యూనిట్ II. సంధి పరిచ్ఛేదం**

5. సూత్రాలు, పరిభాష – వ్యాఖ్యానం (1 నుంచి 55 వరకు)
6. రూపసాధన
7. లఘువ్యాఖ్యలు
8. వ్యాసాలు

**యూనిట్ III. సమాస పరిచ్ఛేదం**

9. సూత్రాలు, పరిభాష – వ్యాఖ్యానం (1 నుంచి 26 వరకు)
10. రూపసాధన
11. లఘువ్యాఖ్యలు
12. వ్యాసాలు

**యూనిట్ IV. ఛందస్సు**

13. ఛందస్సు పరిచయం – గణాలు, యతి, ప్రాస
14. వృత్తపద్యాలు – ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం – లక్షణలక్ష్యసమన్వయాలు
15. జాతి పద్యాలు – కందం – లక్షణలక్ష్యసమన్వయాలు
16. ఉపజాతి పద్యాలు – సీసం, ఆటవెలది, తేటగీతి – లక్షణలక్ష్యసమన్వయాలు

**యూనిట్ V. ప్రాచీన తెలుగు సాహిత్యం – విమర్శనాంశాలు**

17. అలంకారాలు - పరిచయం

18. అలంకార భేదాలు

19. శబ్దాలంకారాలు – వృత్త్యనుప్రాస, ఛేకానుప్రాస, లాటానుప్రాస, యమకం, ముక్తపదగ్రస్తం

20. అర్థాలంకారాలు – ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, అర్థాంతరన్యాస, శ్లేష

**ఆధార గ్రంథాలు**

1. కావ్యాలంకార సంగ్రహం – (వ్యా) సన్నిధానం సూర్య నారాయణ శాస్త్రి

2. ఛందోదర్పణం – అనంతామాత్యుడు

4. బాలవ్యాకరణం – వంతరాం రామకృష్ణారావు (ఘంటాపథవ్యాఖ్య)

5. కావ్యాలోకము – నండూరి రామకృష్ణమాచార్య

**సహ పాఠ్య కార్యక్రమాలు**

1. నిర్దేశించిన పాఠ్యాంశాల ఆధారంగా ప్రహేళికలు నిర్వహించడం
2. తెలుగ వ్యాకర్తలపై బృంద చర్చ నిర్వహణ
3. పాఠ్యాంశాలలోని సంధులు, సమాసాలను గుర్తించడం
4. ఉచ్చారణ, ధారణ మొదలైన అంశాలపై పోటీలు నిర్వహించడం
5. పారిభాషిక పదపట్టికలను తయారు చేయించడం.

**అభ్యసన ఫలితాలు**

1. తెలుగులో ప్రసిద్ధ వ్యాకరణాన్ని పరిచయం చేసుకుంటారు. వ్యాకరణ సంజ్ఞలను, సూత్రాలను నేర్చుకుంటారు.
2. తెలుగుభాషలోని సంధి స్వరూపాన్ని బాలవ్యాకరణ సూత్రాల ఆధారంగా గ్రహిస్తారు.
3. తెలుగుసమాసాలు ఏర్పడే తీరును వ్యాకరణ సూత్రాలద్వారా తెలుసుకుంటారు.
4. తెలుగులోని ప్రసిద్ధ ఛందస్సులకు లక్ష్యలక్షణసమన్వయాలను గుర్తించగలుగుతారు.
5. అలంకారశాస్త్రంలోని మౌలికాంశాలను వివరించగలుగుతారు.

**ప్రశ్నాపత్ర నమూనా**

అ – విభాగము 5x4=20 మా.

సంక్షిప్త సమాధాన ప్రశ్నలు - ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇస్తూ, మొత్తం పది ప్రశ్నలు ఇచ్చి ఐదింటికి సమాధానం రాయమనాలి.

ఆ - విభాగము 5x10=50 మా,

వ్యాసరూప సమాధాన ప్రశ్నలు-ప్రతి యూనిట్ నుంచి తప్పనిసరిగా రెండు ప్రశ్నలు ఇచ్చి ఒక ప్రశ్నకు సమాధానం రాయమనాలి. ఇది అంతర్గత ఛాయిస్. మొత్తం ప్రశ్నలు 5.